# Dr. Vikas Bhatia as Executive Director at AIIMS Bibinagar



## బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్‌గా వికాస్ భాటియా

బీబీనగర్, న్యూస్‌టుడే: బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్‌గా డాక్టర్ వికాస్ భాటియా నియమితులయ్యారు. ఒడిశాలోని భువనేశ్వర్ ఎయిమ్స్ వైద్య విద్య కళాశాలలో డీన్‌గా పనిచేస్తున్న ఆయన్ను బీబీనగర్ ఎయిమ్స్ మొదటి డైరెక్టర్‌గా నియమిస్తున్నట్లు ఆదివారం కేంద్ర వైద్య, ఆరోగ్యశాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఇప్పటి వరకు ఇన్‌ఛార్జి డైరెక్టర్లతో కొనసాగిన ఎయిమ్స్‌కు ప్రస్తుతం డైరెక్టర్‌ను నియమించడంతో త్వరలోనే మిగతా 138 బోధన సిబ్బంది పోస్టుల భర్తీ చేపట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.